# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 25-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 195 | పేజీలు:4 | వెల: రూ.1/-


## కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సీఎం కేసీఆర్



హైదరాబాద్, మార్చి 24:దేశంలోని శక్తి పీఠాల్లో ఒకటైన కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని సీఎం కేసీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్‌కు.. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం సీఎం కేసీఆర్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన ఐదుగురు ఆప్ అభ్యర్థులు



న్యూఢిల్లీ, మార్చి 24:కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీ తన విజయ పరంపరను కొనసాగిస్తూనే వుంది. మొన్నటికి మొన్న పంజాబ్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఆ పార్టీ? తాజాగా రాజ్యసభ ఎన్నికల్లోనూ ఐదింటికి ఐదు సీట్లలో విజయం సాధించింది. ఆప్ నుంచి బరిలోకి దిగిన ఐదుగురు అభ్యర్థులూ ఏకగ్రీవమయ్యారు.

రాఘవ్ చద్దా, హర్భజన్ సింగ్, సందీప్ పాఠక్, సంజీవ్ అరోడా, అశోక్ మిత్తల్‌ను పంజాబ్ నుంచి ఆప్ తరపున రాజ్యసభ సభ్యులుగా ప్రకటించింది. ఇతర పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో ఎలాంటి ఓటింగ్ లేకుండా? ఈ ఐదుగురూ ఏకగ్రీవమయ్యారు. అయితే.. ఈ విషయాన్ని మార్చి 31 న అధికారికంగా ప్రకటిస్తారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 92 సీట్లలో విజయ దుందుభి మోగించిన విషయంతెలిసిందే.

## ఉక్రెయిన్‌కు 6 వేల మిస్సైల్స్ అందిచనున్న బ్రిటన్

లండన్,మార్చి 24:: ఉక్రెయిన్‌పై రష్యా దాడి 29వ రోజుకు చేరింది. రష్యన్ బలగాల దాడితో ఆ దేశంలోని పట్టణాలు నామరూపాల్లేకుండా పోతున్నాయి. దీంతో ఉక్రెయిన్‌కు ఆయుధాలతోపాటు ఆర్థికంగా మరింత సాయం అందిస్తామని బ్రిటన్ ప్రకటించింది. ఉక్రెయిన్ ఆర్మీకి 6 వేల మిస్సైళ్లు, 25 మిలియన్ పౌండ్ల ఆర్థిక సహాయం చేస్తామని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ (ఃనీతీతిబ ఏనీష్ట్రనిబనీని) చెప్పారు. ఇందులో మిలిటరీ హార్డ్‌వేర్, యాంటీ ట్యాంక్, అత్యధిక పేలుడు సామర్థ్యం కలిగిన ఆయుధాలు ఉంటాయని తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిపై చర్చించడానికి నాటో, జీ7 దేశాలు సమావేశమవుతున్న నేపథ్యంలో బోరిస్ జాన్సన్ ఈ మేరకు ప్రకటించారు.

ఉక్రెయిన్‌కు మెరుగైన రక్షణాత్మక మద్దతులను అందించడంతోపాటు రష్యాపై ఆర్థిక పరమైన ఆంక్షలు రెట్టింపు చేయాలని పాశ్చాత్య దేశాలకు పిలుపునిచ్చారు. ఉక్రెయిన్ రక్షణ సామర్థ్యాలను మరింతగా పెంచడానికి తమ భాగస్వామ పక్షాలతో కలిసి పనిచేయనన్నామని చెప్పారు.

రష్యన్ సైనికులు ఉక్రెయిన్ పట్టణాలు, నగరాలను ధ్వసం చేస్తుండగా తాము చూస్తూ ఉండలేమని, మాస్కో సైనికులను ఎదుర్కొవడానికి కీవ్‌కు మరింత సహాయం అందిస్తామని చెప్పారు. కాగా, బ్రిటన్ ఇప్పటికే 4 వేల యాంటీ ట్యాంక్ మిస్సైల్స్, జావెలిన్ క్షిపనులను ఉక్రెయిన్ సైన్యానికి అందించింది. అదేవిధంగా మానవాద దృక్పదంతో 400 మిలియన్ ఫౌండ్ల ఆర్థిక సహాయం అందిస్తామని గతంలో ప్రకటించింది.

## పెళ్లి మండపంలో భారీ అగ్నిప్రమాదం - ఓ వ్యక్తికి స్వల్ప గాయాలు



న్యూఢిల్లీ, మార్చి 24:పెళ్లి మండపంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటన ఢిల్లీలోని రోహిణి సెక్టార్ 11లో సీఎన్ జీ స్టేషన్ సమీపంలో జరిగింది. ఈ మంటపం కర్రలతో, పీవోపీలతో చేసి ఉండటంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఈ మంటలకు సంబంధించిన దృశ్యాలు భయానకంగా ఉన్నాయి. కొన్ని మైళ్ల దూరం ఆకాశంలో దట్టమైన పొగ కనిపించింది. ఈ ప్రమాదం చోటుచేసుకున్నప్పుడు ఆ సైట్‌లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ ఘటనలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆయనకు ప్రథమ చికిత్స అందించినట్టు అధికారులు తెలిపారు. ఘటనాస్థలికి సుమారు 12 ఫైర్ ఇంజిన్లు స్పాట్‌కు వెళ్లాయి. మ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ సరియైన మార్గమందున
నిరుపేదల నడుపగలుగ నిష్ఠామతిగా
చిరకీర్తి గాంచిన ఘనునకు,
సురవరము సుధాకరునకు స్తుతులందింతునే !!

(మార్చి 25 సురవరం సుధాకరరెడ్డి పుట్టిన రోజు...)



-రాధశ్రీ
సెల్: 9494481210

## నూతన ఆవిష్కరణల ఒరవడి సృష్టించాలి

### - గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్

సంగారెడ్డి, మార్చి 24(నేటి నిజం ప్రతినిధి): విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర్ రాజన్ పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డి జిల్లా కంది లో గల ఐఐ టి హెచ్ (భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ హైదరాబాద్) లో జీవన్ లైట్ స్మార్ట్ ఐసియు మెడికల్ వెంటిలేటర్లను గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనలు చేయాలని, పరిశోధనలతో ప్రజోపయోగ నూతన ఆవిష్కరణలు సృష్టించాలన్నారు. నూతనంగా ఆవిష్కరణ చేసిన వెంటిలేటర్ ను చూడగానే ఒక డాక్టర్ గా సంతోషం కలిగిందన్నారు. కానీ వెంటిలేటర్ల ను వినియోగించే అవసరం రాకూడదని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆమె ఆశించారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో వెంటిలేటర్ బెడ్స్ అవసరం అత్యధికంగా ఏర్పడిందని, చిన్నచిన్న వైద్య పరికరాల కోసం ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోడీ స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా పేరిట నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కోవిడ్ ప్రబలినప్పుడు ప్రపంచం మొత్తం బాధ పడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వణికించిన కోవిడ్ ను భారతదేశంలో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, 180 కోట్ల వ్యాక్సినేషన్ అందించామన్నారు. 150 దేశాలకు మన దేశం నుండి వైద్య పరికరాలు, వ్యాక్సిన్, మందులు సరఫరా చేశామని ఆమె పేర్కొన్నారు. చిన్న చిన్న, మంచి ఆవిష్కరణలు మరిన్ని రావాలన్నారు. అందుకు విద్యార్థులు అటు దిశగా దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి వైపరీత్యాల నైనా ఎదుర్కొనేలా, నూతన టెక్నాలజీని అందిపుచ్చుకుని దేశం గర్వపడేలా నూతన ఆవిష్కరణలు ఆవిష్కరించాలన్నారు. వెంటిలేటర్ ఆవిష్కర్తలు



రాజేష్,సిరిల్ లను గవర్నర్ అభినందించి, ఇదే స్ఫూర్తిని కొనసాగించి, మరిన్ని నూతన ఆవిష్కరణలు తీసుకురావాలన్నారు. జీవన్ లైట్ వెంటిలేటర్లు పదింటిని పాండిచ్చేరి ప్రభుత్వానికి అందిచడానికి గాను ఆవిష్కర్తలు గవర్నర్కు అందించారు. అంతకుముందు ఏరోబయోసిస్ ఆవిష్కరణలకు సంబంధించి ఏర్పాటుచేసిన స్టాళ్లను గవర్నర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐ ఐ టి హెచ్ చైర్మన్ బివి ఆర్ మోహన్ రెడ్డి , డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ రమణ కుమార్, ఫ్యాకల్టీ ప్రొఫెసర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి సీఎంగా 'యోగి' ప్రమాణ స్వీకారం- '20వేల' మందికి ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 24:నేడే సీఎంగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణ స్వీకారం..యూపీకి రెండోసారి సీఎంగా యోగి బాధ్యతలను స్వీకరించనున్నారు. కాగా రేపు అంటే మార్చి 25న సాయంత్రం 4గంటలకు లక్నోలోని ఏకానా స్టేడియంలో ప్రమాణ స్వీకారం జరగనుంది. కాగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. ఇక బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా,

రాజ్ నాథ్ సింగ్ తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. రాజకీయ నాయకులతో పాటు?బాలీవుడ్ సెలబ్రిటీలు పెద్ద సంఖ్యలో హాజరుకాబోతున్నారు. కంగనా రనౌత్, అక్షయ్ కుమార్, అజయ్ దేవగణ్ , బోనీ కపూర్, అనుపమ్ ఖేర్, దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తదితరులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఇక వ్యాపార దిగ్గజాలు ముఖేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, కుమార్ మంగళం బిర్లా, ఆనంద్ మహీంద్రా, సంజీవ్ గోయంకా, ఎన్ చంద్రశేఖర్ లకు కూడా ఆహ్వాన పత్రికలు అందాయి. వీరిలో కొందరు విచ్చేసే అవకాశం ఉంది. 13 అఖాడాల ప్రతినిధులు రానున్నారు. మొత్తంమీద 20 వేల మంది ప్రమాణస్వీకారానికి రానున్నట్టు బీజేపీ వర్గాలు తెలిపాయి.

ఉత్తర్‌ప్రదేశ్‌లో 1985 తరువాత ఏ పార్టీ కూడా తన ఆధిక్యాన్ని కాపాడుకోలేకయింది. రాజకీయ అస్థిరతకు పేరుపడిన ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రుల సగటు పదవీ కాలం రెండేళ్ల తొమ్మిది నెలలు మాత్రమే. 1947 నుంచి ఇక్కడ ఏ ముఖ్యమంత్రి కూడా వరుసగా రెండుసార్లు పదవి చేపట్టలేదు.

యోగి ఆదిత్యనాథ్ తాజా విజయంతో ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయ ట్రెండ్‌ను ఇప్పుడు పూర్తిగా మార్చేశారు. కుల ప్రాతిపదికన విడిపోయిన ఈ రాష్ట్రం ఇప్పుడు మత ప్రాతిపదికనా చీలిపోయింది. 2017 ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో 403 సీట్లకు గాను 303 సీట్లు గెలుచుకుని ఏర్పడిన శక్తిమంతమైన బీజేపీ ప్రభుత్వానికి కూడా ఇదంతా భయంకరంగా కనిపించడం ప్రారంభించింది. ద్రవ్యోల్బనం పెరగడం, నిరుద్యోగం, కరోనా మహమ్మారిని సరైన రీతిలో ఎదుర్కోలేకపోవడం మోడీ ప్రభుత్వ అతి పెద్ద వైఫల్యాలని 2021 ఆగస్ట్‌లో ఇండియాటుడే నిర్వహించిన ఓ పోల్‌లో తేలింది.

ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జనవరిలో బీజేపీ ఎమ్మెల్యేలు కొందరు ప్రధాన ప్రత్యర్థి అయిన సమాజ్ వాది పార్టీలోకి ఫిరాయించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిరంకుశులని, కుల రాజకీయాలు చేస్తారని విమర్శకులు ఆరోపిస్తున్నారు.

కొందరు బీజేపీ మద్దతుదారులు కూడా ఊహించని రీతిలో ఆ పార్టీ ఫలితాలు సాధించింది. మోదీ ఆకర్షణ శక్తి, వాక్చాతుర్యం బీజేపీకి తోడ్పడింది. కులాలకు అతీతంగా హిందూ ఓటర్లలో అత్యధికులు బీజేపీకి మద్దతుగా నిలిచారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రతి అయిదుగురు ఓటర్లలో ఒకరు ముస్లిం. బీజేపీ ఈ ఎన్నికలలో ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా టికెట్ ఇవ్వలేదు. ముస్లింలు ఈ ఎన్నికలలో సమాజ్‌వాది పార్టీకి మద్దతిచ్చినట్లుగా భావిస్తున్నారు. ముస్లింల ఓట్లు ఎలా అయితే గంపగుత్తగా ఒకే వైపు పడతాయని భావిస్తారో దానికి ప్రతిగా హిందూ ఓట్లు కూడా కన్సాలిడేట్ అయ్యాయి. ఇది బీజేపీకి లాభించింది. బిజెపి విజయానికి బలం చేకూర్చింది.

## త్వరలో హైదరాబాద్‌కు మెడికల్ డివైసెస్ తయారీ సంస్థ కన్‌ఫ్లూయెంట్

హైదరాబాద్, మార్చి 24: ప్రపంచ ప్రఖ్యాత మెడికల్ డివైసెస్ తయారీ కంపెనీ కన్‌ఫ్లూయెంట్ మెడికల్ (అనీనిటశ్రీబీవనిబి ఓవటతిఇఃజీశ్రీ) కంపెనీ హైదరాబాద్‌లో తన యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. పైలట్ ప్రాతిపదికన ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఏడాదిలో భారీగా విస్తరించాలని ప్రణాళికలు రూపొందించింది. అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన కంపెనీ చైర్మన్, సీఈవో డీన్ షావర్ ఈ మేరకు ప్రకటించారు. భారతదేశానికి తొలిసారిగా అత్యంత అధునాతన టెక్నాలజీ ని తీసుకురావాలన్న లక్ష్యంతో హైదరాబాద్ నగరాన్ని తమ గమ్యస్థానంగా ఎంచుకున్నామని, భవిష్యత్తులో తమ కంపెనీని భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామని చెప్పారు. త్వరలోనే తమ కంపెనీ బయో మెడికల్ టెక్స్‌టైల్ సేవలకు సంబంధించి విధివిధానాలను ప్రకటిస్తామని తెలిపారు.

తమ తయారీ యూనిట్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్న కన్‌ఫ్లూయెంట్ మెడికల్ టెక్నాలజీ సంస్థకు మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తరఫున తయారీ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో సంస్థతో తెలంగాణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పని చేద్దామని మంత్రి కేటీఆర్ అన్నారు.కాగా, కన్‌ఫ్లూయెంట్ సంస్థ.. నింతోల్ ఉత్పత్తుల తయారీ కోసం అగ్రశ్రేణి సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్‌కు తీసుకురానుంది. దీంతో దేశంలో ఈ స్థాయి టెక్నాలజీతో ఉత్పత్తులను తయారు చేసే మొదటి కంపెనీగా కన్‌ఫ్లోయంట్ మెడికల్ నిలవనున్నది. దేశంలోని మెడికల్ డివైసెస్ తయారీ కంపెనీలకు తన ఉత్పత్తుల ఆధారంగా సేవలను అందించనుంది. హైదరాబాద్‌లో స్థాపించబోయే తన తయారీ యూనిట్ ద్వారా భారతదేశంతో పాటు ఆసియాలోని సంస్థలకు తమ ఉత్పత్తులను సరఫరా చేయనున్నది.

## పీఈటీలకు క్రీడా పాలసీలో ప్రాధాన్యత : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, మార్చి 24:పీఈటీలకు క్రీడా పాలసీలో ప్రాధాన్యత కల్పిస్తామని ఎక్సైజ్, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలసి నిరుద్యోగుల కోసం సీఎం కేసీఆర్ ప్రకటించిన కొలువుల జాతరలో పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం పోటీపడే అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి దేశంలోనే అత్యుత్తమ క్రీడా పాలసీని రూపొంధిస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడిగా డా. రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్‌ను మంత్రి అభినందించారు.



కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర పీఈటీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డా. సోమేశ్వర్ రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కంపెనీ టిప్పర్‌కు నిప్పు పెట్టిన మావోయిస్టులు.. బీజాపూర్‌లో ఘటన..

ఛత్తీస్ గఢ్, మార్చి 24:: బీజాపూర్ లో ఇవ్వాల మావోయిస్టులు ఓ టిప్పర్‌కు నిప్పు పెట్టారు.

ఈ ఘటన ఆవపల్లి-బాసగూడ రహదారిపై అరగంట క్రితం జరిగింది. ముర్దొండ దుర్గ గుడి దగ్గర మావోయిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడ్డట్టు తెలుస్తోంది. కీస్టోన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కి చెందిన టిప్పర్ వెహికల్ బీజాపూర్ నుంచి సరుకుతో తెరెంకు వెళుతుండగా అటకాయించి నిప్పు పెట్టినట్టు సమాచారం. ఆవపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఘటన తీరుపై ఎంక్వైరీ చేస్తున్నారు.

## టీబీ నిర్మూలనలో తెలంగాణకు మూడు పతకాలు - హర్షం వ్యక్తం చేసిన మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 24:టీబీ నిర్మూలనకు చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా కేంద్ర వైద్యారోగ్యశాఖ తెలంగాణలో మూడు జిల్లాలకు అవార్డులు ప్రకటించింది. గురువారం ప్రపంచ టీబీ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర అధికారులు వీటిని అందుకున్నారు. జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 'టీబీ రహిత' ధ్రువపత్రాలను అందించేందుకు కేంద్రం 'సబ్ నేషనల్ టీబీ ఫ్రీ సర్టిఫికేషన్' (ఎస్ఎన్‌సీ) సర్వే నిర్వహించింది. తెలంగాణ రాష్ట్రంలోని 6 జిల్లాలను ఎంపిక చేసి సర్వే చేసింది. జోగులాంబ గద్వాల, నిజామాబాద్, ఖమ్మం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 13 వరకు సర్వే చేసింది. 2015 నుంచి 2021 మధ్య కేసుల నమోదును పరిశీలించింది. అనంతరం నిజామాబాద్‌కు వెండి పతకం, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు కాంస్య పతకాలను ప్రకటించింది. గురువారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ, తెలంగాణ టీబీ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ రాజేశం, మూడు జిల్లాల అధికారులు సుదర్శనం (నిజామాబాద్), సుబ్బారావు (ఖమ్మం), శ్రీనివాస్ (భద్రాద్రి కొత్తగూడెం), ప్రపంచ ఆరోగ్య సంస్థ బృంద సభ్యులు శాంత ఆచంట, మహేశ్ గౌర్ల, శ్రీగణ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి హరీశ్‌రావు హర్షం

మూడు జిల్లాలకు జాతీయ అవార్డులు రావడం పట్ల ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు.

అన్ని జిల్లాలు వీటిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలని, టీబీని రూపుమాపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 వరకు టీబీని నిర్మూలించాలని లక్ష్యం నిర్దేశించగా, భారత్ 2025 నాటికి నిర్మూలించాలని లక్ష్యం నిర్దేశించిందని, అయితే తెలంగాణలో అంత కంటే ముందే టీబీ నిర్మూలన లక్ష్యంగా వైద్యారోగ్య సిబ్బంది పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్నారని, ఈ క్రమంలో ఈ ఏడాది బడ్జెట్ లో అధిక మొత్తంలో నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

## ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత వైద్యం ఏమైంది? : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 24:కోవిడ్ రోగులు, ప్రజల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. కోవిడ్ రోగులను, కోవిడ్ వర్కర్లను, ఇటు ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కోవిడ్ కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఇబ్బందులు పడిందని, దీని కారణంగా సామాన్యుల మరణాలు పెరిగాయన్న రిపోర్టును రాహుల్ ఈ సందర్భంగా ఉటంకించారు.

అలాగే కేంద్రం ఆయుష్మాన్ భారత్ పథకానికి ఎంతో హైప్ ఇచ్చిందని, ఆ పథకం కింద కోవిడ్ రోగులకు ఉచిత వైద్యం అందివ్వలేదని రాహుల్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ చేశారు.

కోవిడ్ రోగులకు ఉచిత వైద్యం అందిందా? అందలేదే? పేద ప్రజలకు కనీస ఆదాయమైనా వస్తుందా? రావట్లేదు. కుప్పకూలుతున్న చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు ఊరట లభించిందా? లేదు.. వీటిని ప్రధాని ఏమాత్రం పట్టించుకోవడమే లేదు అంటూ రాహుల్ ట్వీట్ చేశారు. దీంతో పాటు వీటికి సంబంధించిన రిపోర్టులను కూడా రాహుల్ ట్యాగ్ చేశారు.

## అలుపెరగని సైనికుడు.. ఇంతియాజ్ ఇసాక్ సేవలకు తగిన గుర్తింపు..



హైదరాబాద్, మార్చి 24:తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన ఇంతియాజ్ ఇషాక్ ఇవ్వాల ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ కూడా ఉన్నారు. కాగా, స్వరాష్ట్ర సాధనలో తన వంతు కృషి చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్‌కు కార్పొరేషన్ పదవి వరించింది. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మహబూబ్?నగర్? ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మైనార్టీ, టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు నేతలు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### ఇసాక్ రాజకీయ నేపథ్యం..

1991లో మహబూబ్‌నగర్ ఎన్ఎస్‌యూఐ పట్టణ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. 1994-96 వరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా జనరల్ కార్యదర్శిగా, 1996 నుంచి 2008 వరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2008లో కాంగ్రెస్ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు.

### 2011లో టీఆర్ఎస్‌లోకి..

2011లో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ లో చేరారు. ఆ తర్వాత మదీనా ఎడ్యుకేషన్ సొసైటీలో కార్యదర్శిగా, ముస్లిం సంఘం ఫౌండర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీకి, ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించిన టీఆర్ఎస్ పార్టీ రా ష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పింది. 2016, 2020లో జీహెచ్ఎంసీ ఇన్‌చార్జిగా, అసెంబ్లీ ఎన్నికల్లో, వరంగల్ లోక్‌సభ ఎన్నికల్లో, హుజురాబాద్, నాగార్జునసాగర్ జనరల్ ఎలక్షన్, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో అప్పగించిన పార్టీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అభ్యర్థుల గెలుపుకోసం ఆయన కృషి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర పాలిసెట్ నోటిఫికేషన్ విడుదల - జూన్ 4వరకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, మార్చి 24:తెలంగాణ రాష్ట్ర పాలిసెట్ నోటిఫికేషన్ విడుదలయింది. ఈ మేరకు ఏప్రిల్ రెండోవారం నుండి పాలిసెట్ దరఖాస్తులను ఆన్ లైన్ లో స్వీకరించనున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. కాగా జూన్ 4వ తేదీ వరకు పాలిసెట్ ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ఉండనున్నట్లు తెలిపింది. జూన్ 4వ తేదీన అప్లై చేసుకోని వారికి కూడా?. ఓ అవకాశాన్ని కల్పించింది విద్యాశాఖ. వంద రూపాయల ఆలస్య రుసుముతో జూన్ 5వ తేదీ వరకు కూడా దరఖాస్తులు పాలిసెట్ కోసం చేసుకోవచ్చునని స్పష్టం చేసింది. కాగా జూన్ 30వ తేదీన పాలిసెట్ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే పరీక్ష జరిగిన 12 రోజుల తర్వాత పాలిసెట్ ఫలితాలు వెలువడనున్నాయి. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది విద్యాశాఖ.

## ఉద్యోగాల కల్పనలో కేంద్రానికి చిత్తశుద్ధిలేదు -ఎంపీ నామా నాగేశ్వర రావు

న్యూఢిల్లీ, మార్చి 24: దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఎంపీ నామా నాగేశ్వర రావు అన్నారు. ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై లోక్‌సభ నుంచి టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ సర్కార్ ప్రకటించిందని, ఎనిమిదేండ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో వెల్లడించాలని ఎంపీ నామా నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. యువతను మోసంచేసేందుకే రెండు కోట్ల ఉద్యోగాలంటూ ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రలో ప్రస్తుతం 16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. విపరీతమైన నిరుద్యోగంతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం లేదని ఎంపీ కే కేశవరావు అన్నారు. నిరుద్యోగంపై వాయిదా తీర్మానం ఇస్తే తిరస్కరించారని చెప్పారు. అతకుముందు దేశంలో రోజురోజుకి పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి లేక యువత ఆత్మహత్యలపై చర్చించాలని కోరుతూ టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత ఎంపీ నామా నాగేశ్వర రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దేశంలో నిరుద్యోగ యువతకి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ గతంలో ఇచ్చిన హామీని అమలు పరచాలని డిమాండ్ చేశారు. దేశ యువతను ఇబ్బనీదులకి గురిచేసే కీలక అంశాలపై చర్చ జరపాలని నామ కోరారు. వాయిదా తీర్మానం నోటీస్‌పై చర్చకు స్పీకర్ అనుమతించక పోవడంతో టీఆర్ఎస్ ఎంపీలు వాకౌట్ చేశారు.

## పెట్టుబడి దారుల కొమ్ము కాస్తున్న మోదీ సర్కార్ : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : కేంద్రంలోని మోదీ సర్కార్ పెట్టుబడిదారుల కొమ్ము కాసేందుకే పరిమితం అయిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆరోపించారు. పెరిగిన వంట గ్యాస్,డీజిల్ ధరలు ఆ వర్గాల ప్రయోజనాలు కాపాడేందుకే నంటూ ఆయన మండిపడ్డారు. వంట గ్యాస్, డీజిల్ ధరలు పెంచించేందుకు నిరసనగా ఉద్యమించాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట పట్టణంలో మహిళలు పెద్ద ఎత్తున స్పందించారు.

పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు మట్టి కొట్టుకు పోయాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల జేబులను ముఖ్యమంత్రి కేసీఆర్ నింపుతుంటే అవే జేబులకు మోదీ ప్రభుత్వం చిల్లులు పెడుతుందంటూ ఎద్దేవాచేశారు. పెరిగిన ధరలకు నిరసనగా నియోజకవర్గ కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలి అంటూ సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు నిచ్చిన కొద్ది సమయంలోనే మహిళలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం వారిలో వెల్లి విరిసిన చైతన్యానికి నిదర్శనమన్నారు.

# మూర్ఛరోగాన్ని నివారించే ప్రయత్నాలు చేద్దాం..!

**(26 మార్చి 'ప్రపంచ మూర్ఛ రోగ అవగాహన దినం' సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున 'వరల్డ్ పర్పుల్ డే లేదా ప్రపంచ మూర్ఛరోగ అవగాహన దినం లేదా వరల్డ్ ఎపిలెప్సీ అవేర్‌నెస్ డే' ఆనవాయితీగా నిర్వహించుకుంటున్నాం. ఎపిలెప్సీ లేదా మూర్ఛ రోగం లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ (ఊదా రంగు) డే' నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజున పౌర సమాజ, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలు ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న, మధ్య ఆదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలంలో ఎపిలెప్సీ వచ్చే అవకాశం ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మతగల స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాలమరణాలు కూడా చోటు చేసుకోవచ్చు.

## ఎపిలెప్సీ రోగ లక్షణాలు:

మూర్ఛ రోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టంగా చూడడం, కాళ్ళు చేతులు నియంత్రణ కోల్పోయి కదలడం, భయపడడం, ఉద్రేక పడడం లాంటివి కలిగి ఉంటారు. అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటును ఒకే సారి మానడం లాంటి సందర్భాలలో మూర్ఛలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత చిన్న పిల్లలు, వృద్ధులలో అధికంగా కనిపిస్తుంది. మహిళల కన్న పురుషుల్లో దీని ప్రభావం ఎక్కువ.

## మూర్ఛ రోగ కారణాలు:

కేంద్ర నాడీమండల మెదడు సంబంధ రుగ్మతల్లో మూర్ఛ రోగం నాలుగవ ముఖ్య వ్యాధిగా గుర్తించబడి అనాదిగా మిలియన్ల ప్రజలను పట్టి పీడిస్తున్నది. భారత్‌లో 10 మిలియన్ల మూర్ఛరోగులు ఉన్నారని అంచనా (జనాభాలో దాదాపు ఒక శాతం). మన దేశంలో పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, మూఢవిశ్వాసాలు, ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సుశిక్షితులైన ఆరోగ్య సిబ్బంది కొరత, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లోపించడం లాంటి కారణాలతో మూర్ఛ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఎపిలెప్సీ అనబడే మెదడుకు సంబంధించిన రుగ్మత(మెదడుకు గాయం, బ్రేయిన్ ట్యూమర్స్, మెదడుకు సూక్ష్మ జీవులు సోకడం)గా భావిస్తారు.

## వైద్య విధానం:

ఎపిలెప్సీ వ్యాధికి చికిత్సలుగా శస్త్రచికిత్స, మరిజ్వానా/కన్నాబిస్ ఆధారిత ఔషధాలను వినియోగించడం ద్వారా మంచి ఫలితాలను పొందడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఎపిలెప్సీకి చికిత్సలు అందుబాటులో లేవని కూడా గమనించాలి. మరిజ్వానా/కన్నాబిస్ మాదకద్రవ్య ఔషధాలను పిల్లలకు, పెద్దలకు వాడడం పలు విమర్శలకు దారి తీస్తున్నది.

## నివారణ మార్గాలు:

ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవే అని నమ్మాలి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భంలోని శిశువుల సంరక్షణ, జ్వరం వచ్చినపుడు శరీర ఉష్ణోగ్రత పెరగకుండా చూడడం, బిపి/షుగర్/స్థూలకాయాలను నియంత్రించుకోవడం, పొగాకు/ఆల్కహాల్ వాడకం తగ్గించు కోవడం, మెదడుకు సూక్ష్మజీవులు సోకకుండా జాగ్రత్త పడడం లాంటి చర్యలతో ఎపిలెప్సీని నివారించవచ్చని తెలుసు కోవాలి.

మూర్ఛరోగం పట్ల కుటుంబ పెద్దలు, యువత సంపూర్ణ అవగాహన కలిగి, ఎలాంటి అపోహలకు తావు లేకుండా, రోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఎపిలెప్సీ రుగ్మతల కట్టడికి కృషి చేయాలి. పేదరికం, అధిక జనాభా, నిరక్షరాస్యత లాంటి తీవ్ర సమస్యలు ఉన్న భారత్ లాంటి దేశాల్లో మూర్ఛరోగం బహుభారంగా నిలుస్తున్నది. ఇలాంటి ఎపిలెప్సీ రుగ్మత పట్ల ముప్పేట సమూహిక దాడి చేద్దాం, ఆరోగ్య భారత నిర్మాణ యజ్ఞంలో భాగస్వామ్యం తీసుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# హైదరాబాద్‌లో క్వాల్కమ్ విస్తరణ.. అక్టోబర్‌లో ప్రారంభించనున్న ఐటీ దిగ్గజం

న్యూఢిల్లీ, మార్చి 24:సాఫ్ట్‌వేర్, వైర్‌లెస్ టెక్నాలజీ, ప్రాసెసర్ల తయారీలో అంతర్జాతీయ దిగ్గజం క్వాలమ్ సంస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. మంగళవారం రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు అమెరికాలోని శాండియాగోలో క్వాలమ్ ప్రధాన కార్యాలయంలో సంస్థ సీఎఫ్‌వో ఆకాశ్ పాలీవాలా, ఉపాధ్యక్షులు జేమ్స్‌జిన్, లక్ష్మీ రాయపూడి, పరాగ్ అగాసే, డైరెక్టర్ దేవ్‌సింగ్ తదితర కంపెనీ సీనియర్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు.

హైదరాబాద్ నగరంలో వివిధ దశల్లో రూ.3,904.55 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్టు తెలిపిన క్వాలమ్.. మంత్రి కేటీఆర్‌తో తన పెట్టుబడి ప్రణాళికను పంచుకున్నది. వచ్చే ఐదేండ్లలో తమ సంస్థ విస్తరణతో 8,700 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు సుమారు 15 లక్షల 72 వేల చదరపు అడుగుల వైశాల్యంగల కార్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపింది. పెట్టుబడికి ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించామని, అక్టోబర్ నాటికి హైదరాబాద్‌లో తమ కేంద్రం సిద్ధమవుతుందని తెలిపింది.

ఇప్పటికే పలు టెక్ దిగ్గజాలు ప్రపంచంలోనే అతి పెద్ద రెండో క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన విషయాన్ని తెలిపిన కేటీఆర్, ఈ వరుసలో క్వాలమ్ చేరడంపై హర్షం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో సెమీకండక్టర్ చిప్ తయారీ రంగాల్లో తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు క్వాలమ్ పెట్టుబడి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సాఫ్ట్‌వేర్‌తో పాటు వ్యవసాయ, విద్యారంగాల్లో తెలంగాణలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడమే తమ విస్తరణ ప్రణాళిక లక్ష్యమని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అగ్రిటెక్, విద్యారంగం, కనెక్టెడ్ డివైజ్ వినియోగం, స్మార్ట్‌సిటీ కార్యక్రమాల్లో భాగం కావడానికి సిద్ధంగా ఉన్నట్టు కంపెనీల ప్రతినిధులు మంత్రికి వివరించారు.

# మిడ్ డే మీల్స్‌ని మళ్లీ ప్రారంభించాల్సిందే... పార్లమెంట్‌లో సోనియా గాంధీ



న్యూఢిల్లీ, మార్చి 24:కొవిడ్-మహమ్మారి సమయంలో పాఠశాలల్లో నిలిపివేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పునఃప్రారంభించాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ బుధవారం కేంద్రాన్ని కోరారు. జీరో అవర్ లో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. మూడేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు వేడిగా వండిన ఆహారాన్ని అందుబాటులో ఉంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. మహమ్మారి సమయంలో పిల్లలు ఎక్కువగా నష్టపోయారని సోనియా అన్నారు. ఎందుకంటే పాఠశాలలు మూసివేసినప్పుడు మధ్యాహ్న భోజన పథకం కూడా ఆపేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాల కారణంగా ప్రజలకు పొడి రేషన్లు అందజేశారు. కానీ, పిల్లలకు, పొడి రేషన్ ప్రత్యామ్నాయం కాదు. వండిన, పోషకాహార భోజనం అందించడమే మంచిది అని సోనియా చెప్పారు.

మహమ్మారి సమయంలో పిల్లలు, వారి కుటుంబాలు కష్ట సమయాలను ఎదుర్కోవలసి వచ్చిందనేది నిజమేనని అన్నారు. కానీ ఇప్పుడు పిల్లలు పాఠశాలకు తిరిగి వస్తున్నారు. వారికి మంచి పోషకాహారం అందించాలి. మహమ్మారి సమయంలో మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకురావడానికి మధ్యాహ్న భోజనం కూడా సహాయపడుతుంది. అని సోనియా గాంధీ చెప్పారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఔఈఉూ) 2019-21 ప్రకారం, 2015-16తో పోల్చితే ఐదేళ్లలోపు పోషకాహార లోపం, తక్కువ బరువు ఉన్న పిల్లల శాతం పెరిగిందని సోనియా గాంధీ పేర్కొన్నారు.

# బీర్భూమ్ బాధితులకు రూ.5 లక్షలు సాయం - మమత బెనర్జీ

కోల్‌కతా, మార్చి 24: : పశ్చిమ బెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో మంగళవారం జరిగిన హింసాకాండలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి మమత బెనర్జీ గురువారం ఓదార్చారు. ఈ దుర్ఘటనలో మరణించిన ఎనిమిది మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. మృతుల్లో ఇద్దరు బాలలు కూడా ఉండటంతో వీరికి అదనంగా రూ.50,000 చొప్పున పరిహారం చెల్లిస్తామన్నారు.

దుండగులు దహనం చేసిన ఇళ్ళను పునర్నిర్మించుకోవడానికి రూ.2 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. బాధిత కుటుంబాల్లో ఒక్కొక్క కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్నారు. ఈ హింసాకాండను నిలువరించలేకపోయిన సీనియర్ పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చాలా పెద్ద కుట్ర జరుగుతోందని, పోలీసులు నిష్పాక్షికంగా దర్యాప్తు చేస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చట్టవిరుద్ధ ఆయుధాలను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

రాంపూర్ హట్ పట్టణానికి సమీపంలో ఉన్న బగ్టుయి గ్రామంలో మంగళవారం దుండగులు అత్యంత అమానుష హింసాకాండకు పాల్పడ్డారు. ఓ ఇంటిలో ఉన్న ఎనిమిది మందిని సజీవ దహనం చేశారు. అంతకుముందు వీరిని తీవ్రంగా కొట్టినట్లు పోస్ట్‌మార్టం నివేదిక వెల్లడించింది. ఈ హింసాకాండలో దాదాపు 12 ఇళ్ళను తగులబెట్టారు. టీఎంసీ నేత భదు షేక్ హత్యానంతరం ఈ హింసాకాండ జరిగింది. ఈ కేసులకు సంబంధించి పోలీసులు 23 మందిని అరెస్టు చేశారు. షేక్‌ను హత్య చేయడానికి బాంబు దాడి చేసిన వ్యక్తి కూడా అరెస్టయినవారిలో ఉన్నాడు.

ఈ హింసాకాండలో మరణించినవారి మృతదేహాలకు నిర్వహించిన పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం, మొదట వీరిని తీవ్రంగా కొట్టి, హింసించి, ఆ తర్వాత సజీవ దహనం చేసినట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు, ఇద్దరు బాలలు ఉన్నారు.

# పెన్షనర్లు/ఫ్యామిలీ పెన్షనర్లు ఆప్షన్‌ను మార్చుకునే విధానాన్ని మరియు వ్యవధిని నిర్దేశిస్తూ సూచనలను జారీ

న్యూఢిల్లీ, మార్చి 24: సిజిహెచ్‌ఎస్ పరిధిలోకి రాని ప్రాంతంలో నివసిస్తున్న పెన్షనర్లు/ఫ్యామిలీ పెన్షనర్లు ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఫిక్స్‌డ్ మెడికల్ అలవెన్స్ (ఎఫ్‌ఎమ్‌ఏ) సిజిహెచ్‌ఎస్ కింద ఓపీడీ సదుపాయానికి బదులుగా నెలకు 1000/-. పెన్షనర్లు/కుటుంబ పింఛనుదారులు పొందుతున్నారు. సిజిహెచ్‌ఎస్ కింద ఎఫ్‌ఎమ్‌ఏ నుంచి ఓపీడీ సదుపాయాన్ని మార్చుకోవచ్చు. జీవితకాలంలో ఒకసారి వారు ఎఫ్‌ఎమ్‌ఏ నుంచి ఓపీడీ సదుపాయాన్ని ప్రస్తుత నిబంధనల ప్రకారం మార్చుకోవచ్చు. సిజిహెచ్‌ఎస్ కింద ఫిక్స్‌డ్ మెడికల్ భత్యం లేదా ఓపీడీ సదుపాయాన్ని పొందడం కోసం పెన్షనర్లు/కుటుంబ పెన్షనర్లు ఆప్షన్‌ను మార్చుకునే విధానాన్ని సవరిస్తూ మరియు కాలవ్యవధిని నిర్దేశిస్తూ కేంద్ర పెన్షన్ పెన్షనర్ల సంక్షేమ శాఖ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ మంత్రిత్వ శాఖ సూచనలు జారీ చేసింది.

నూతనంగా విడుదల అయిన సూచనల ప్రకారం, సిజిహెచ్‌ఎస్ క్రింద ఓపీడీ సౌకర్యాన్ని పొందాలని భావిస్తే ఎఫ్‌ఎమ్‌ఏ పొందుతున్న ఒక పెన్షనర్/కుటుంబ పెన్షనర్ అతను/ఆమె ఎఫ్‌ఎమ్‌ఏ ను నిలిపివేయాలని కోరుతూ కోసం పెన్షన్ పంపిణీ చేస్తున్న సంబంధిత బ్యాంకు కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పెన్షన్ పంపిణీ చేస్తున్న బ్యాంకు ఎఫ్‌ఎమ్‌ఏ చెల్లింపును నిలిపివేసి మరియు దరఖాస్తును స్వీకరించిన తేదీ నుంచి మూడు పని రోజులలోపు దీనికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తుంది.

ఆ తర్వాత, పెన్షనర్ అంతకు ముందు చెల్లించకుండా ఉంటే అవసరమైన సిజిహెచ్‌ఎస్ కంట్రిబ్యూషన్‌లను చెల్లించిన తర్వాత సిజిహెచ్‌ఎస్ కార్డు జారీ కోసం సంబంధిత సిజిహెచ్‌ఎస్ అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు అందిన తేదీ నుంచి నాలుగు పని రోజులలోపు పెన్షనర్/ఫ్యామిలీ పెన్షనర్‌కు తాత్కాలిక సిజిహెచ్‌ఎస్ కార్డును సిజిహెచ్‌ఎస్ అధికారులు జారీ చేస్తారు.

సాధారణ సిజిహెచ్‌ఎస్ కార్డు జారీ అయ్యే వరకు పెన్షనర్/ఫ్యామిలీ పెన్షనర్ అవసరమైన అన్ని చర్యలను పూర్తి చేసి కంట్రిబ్యూషన్‌లను డిపాజిట్ చేయడం జరుగుతుంది.

ఐపీడీ మరియు ఓపీడీ రెండింటికీ సిజిహెచ్‌ఎస్ /వైద్య సౌకర్యాన్ని పొందుతున్న ఒక పెన్షనర్/కుటుంబ పెన్షనర్ సిజిహెచ్‌ఎస్ పరిధిలోకి రాని ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు లేదా సిజిహెచ్‌ఎస్ ప్రాంతం నుంచి నాన్- సిజిహెచ్‌ఎస్ ప్రాంతానికి నివాసం మారినప్పుడు ఎఫ్‌ఎమ్‌ఏ ని పొందాలని భావిస్తే సిజిహెచ్‌ఎస్ కింద ఓపీడీ సౌకర్యాన్ని వదులుకునేందుకు సంబంధిత సిజిహెచ్‌ఎస్ అధికారులకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. సిజిహెచ్‌ఎస్ అధికారులు సిజిహెచ్‌ఎస్ కార్డ్‌పై అవసరమైన ఎండార్స్‌మెంట్ చేసి పింఛనుదారు/కుటుంబ పెన్షనర్ ఓపీడీ సదుపాయాన్ని పొందడం లేదని దరఖాస్తు అందిన తేదీ నుంచి నాలుగు పని దినాలలో సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఆ తర్వాత, పెన్షనర్/ఫ్యామిలీ పెన్షనర్ ఎఫ్‌ఎమ్‌ఏ చెల్లింపు కోసం సవరించిన పెన్షన్ మొత్తం పొందేందుకు సరెండర్ సర్టిఫికెట్ కాపీతో పాటు కేంద్ర కార్యాలయానికి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. పెన్షనర్/కుటుంబ పింఛనుదారు దరఖాస్తును సమర్పించిన తేదీ నుంచి రెండు నెలల లోపు సవరించిన పెన్షన్ చెల్లింపు అథారిటీ జారీ చేయబడుతుంది. అటువంటి సందర్భాలలో సిజిహెచ్‌ఎస్ అధికారులు సరెండర్ సర్టిఫికెట్ జారీ అయిన తేదీ నుంచి ఎఫ్‌ఎమ్‌ఏ చెల్లింపులు చేయడం జరుగుతుంది.

# నవరత్నాల్లో మద్యం కూడా ఒక రత్నమే..



అమరావతి, మార్చి 24:మూడేళ్ల పరిపాలనలో నవరత్నాల్లో భాగమైన ఈ మద్యపానాన్ని ఎందకు నిషేదించలేక పోయారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ తులసిరెడ్డి ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి మాట తప్పరు మడమ తిప్పరు కదా? అని నిలదీశారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మద్యపానం నిషేదించండి, చేతకాకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలు ప్రవర్తన సరిగా లేదని, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. టీడీపీ పద్ధతి మార్చుకోకపోతే చిడతలు వాయించుకుంటూ, గోడలకు పిడతలు వేసుకోవడమే మీకు మిగులుతుందని ఎద్దేవా చేశారు.జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ బిజెపి రోడ్డు మ్యాప్ కోసం వేచి ఉన్నానని చెప్పడం దిగజారుడు రాజకీయమని అన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న బీజేపీలోనే జనసేన పార్టీని కలిపేయాలని సూచించారు. డొంక తిరుగుడు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పరిపాలనకి వచ్చినా కడప స్టీల్ ప్లాంట్ తీసుకురాలేదన్నారు. ప్రత్యేక హోదా చేతకాదు, చేతనయితే గత ఐదేళ్ల పాలనలో కడప స్టీల్ ప్లాంట్ తెచ్చేవాడని అన్నారు. పవన్ కళ్యాణ్ వీరికన్నా సమర్థుడా.. స్టీల్ ప్లాంట్ కడపకు తెస్తాడా అని ప్రశ్నించారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నే ప్రైవేటు పరం చేయాలని బిజెపి కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. మీ పార్టీలను నమ్మి ప్రజలు ఎందుకు ఓటెయ్యాలి అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు రావాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తులసి రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

హైదరాబాద్, మార్చి 24: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మన పథకాలను ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయన్నారు. బుధవారం మండల పరిధిలోని బేగరికంచెలో రూ.2కోట్ల 14లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కందుకూరులో ప్రపంచంలోనే అతి పెద్ద ఫార్మాసిటీ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. ప్రాజెక్టు కోసం సేకరించిన 14వేల ఎకరాల్లో 600ఎకరాల్లో రైతులకు ఇండ్ల స్థలాలు, ఫార్మారంగానికి సంబంధించి యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

భవిష్యత్‌లో కందుకూరు మరో మణికొండ కాబోతుందని చెప్పారు. దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, సర్పంచ్ సరళమ్మ, ఎంపీటీసీ కాకి రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని వరలక్ష్మీ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, డైరెక్టర్లు సామ ప్రకాశ్‌రెడ్డి, పొట్టి ఆనంద్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, సర్పంచులు గోపాల్‌రెడ్డి, సాయిలు, కాకి ఇందిరమ్మ దశరథ, గౌరిగే కళమ్మ రాజు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పచ్చదనం..

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్లీనరీ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయాలను తనిఖీ చేసి తాసీల్దార్ జ్యోతిని ఆదేశించారు, కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తుక్కుగూడలో రూ.1కోటి 70 లక్షలతో..

మహేశ్వరం, మార్చి 23: తుక్కుగూడ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.1కోటి 70 లక్షలతో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వైకుంఠధామం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణ, పల్లెప్రగతి గ్రామాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయన్నారు. తాగునీటి అవసరాలను తీర్చడానికి సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ మార్గదర్శకంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కాంటెకార్ మధుమోహన్, వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు బాధావత్ రవినాయక్, బూడిద తేజస్విని, శ్రీకాంత్‌గౌడ్, సప్పిడి లావణ్యరాజు ముదిరాజ్, బోధ యాదగిరిరెడ్డి, జాపాల బావన సుధాకర్, బాకివిలాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్‌రాజు, మహిళా అధ్యక్షురాలు పద్మాభాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ రైతులకు న్యాయం చేస్తా: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, మార్చి 24: ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తానని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు మంగళవారం మంత్రితో సమావేశమయ్యారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, ఆకులమైలారం, అన్నోజిగూడ. ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, పంజగూడ, గ్రామాలకు మంత్రి కేటీఆర్ రూ.10కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీటీసీ కాకి రాములు, టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రాహ్మణపల్లి శేఖర్‌గుప్తా, చిర్ర సాయిలు, కాకి నర్సింహా, పలువురు రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తా: తుమ్మల

ఖమ్మం, మార్చి 24:: జిల్లాలోని అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేసే అవకాశం అన్ని ప్రభుత్వాల్లో కలిసి వచ్చిందని మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశంతో ఈ ప్రాంతానికి భారీ ప్రాజెక్టు తెచ్చే అవకాశం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కష్టపడ్డానని తెలిపారు. తన కష్టానికి అనుగుణంగా జిల్లాలో అక్కచెల్లెలు, అన్నదమ్ములు ఇస్తున్న అపూర్వ స్వాగతానికి జన్మజన్మల రుణపడి ఉంటానని చెప్పారు. జిల్లా అభివృద్ధి కోసం, ప్రజల అవసరాలు తీర్చడం కోసం భగవంతుడు తనకు ఎంత శక్తి ఇస్తే అంత ఈ జిల్లా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ఒక్క పాటతో కల సాకారం.. సింగర్ పార్వతికి ఆర్థిక సాయం



న్యూఢిల్లీ, మార్చి 24:ఇటీవల జీ తెలుగు టెలివిజన్ ఛానల్ లో ప్రారంభమైన సరిగమప షో లో తన మొదటి పాట తోనే రాష్ట్ర ప్రజల మన్ననలను పొంది, తన అవసరాన్ని పక్కనపెట్టి తన గ్రామ అవసరం కోసం బస్సు సౌకర్యాన్ని కొరకు విజ్ఞప్తి చేసిన ఎపిసోడ్ రాష్ట్ర ప్రజానీకాన్ని ఆలోచించేలా చేసింది.

నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ తన కల సాకారం కోసం సంకల్పంతో ముందుకు వెళ్తున్న సింగర్ పార్వతికి జఖీ ట్రస్ట్ సహకారంతో గుంతకల్ ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతిరెడ్డి చేతుల మీదుగా రూ.51వేలు సింగర్ పార్వతి అందజేశారు.

ఈ సందర్భంగా నైరుతి రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉన్నప్పటికీ తమ గమనప్రయాణం ఆపకపోతే ఏదో ఒక రోజు విజయతీరాలకు చేరుతారు అనడానికి ఉదాహరణ మన సింగర్ పార్వతి.. ఇలాంటి ఆణిముత్యాలకు తమ పార్టీ ఎల్లప్పుడూ , ఎప్పటికీ తోడుఉంటుందని అదే తరుణంలో గుంతకల్ పరిసరప్రాంతంలోని కళాకారులను ప్రోత్సహించడానికి వై. వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో వైవి ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అవసరమైతే వారిని బలోపేతం చేయడానికి ఆర్థికంగా ఆదుకుంటుందని తెలియజేశారు.

# సొంతూరికి వెళుతూ.. అనంతలోకాలకు..



న్యూఢిల్లీ, మార్చి 24:జూపాడు బంగ్లా, (ప్రభా న్యూస్): కర్నూలు జిల్లాలో ఘోరం జరిగింది. బైకుపై సొంతూరుకు వెళ్తున్న ఇద్దరు యువకుల ప్రాణాలను బస్సు బలిగొన్న ఘటన ఇవ్వాల జరిగింది. ప్రకాశం జిల్లా వినుకొండ తాలూకా వెంటాకు చెందిన నాంచారి (25), మల్లికార్జున (23) ద్విచక్ర వాహనంపై సొంత ఊరికి వెళుతున్నారు.

కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా మండలం జూపాడుబంగ్లా కేసీ కాల్వ వంతెన వద్ద విజయవాడ నుంచి అనంతపురం వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ ఐ వెంకటసుబ్బయ్య యువకుల మృతదేహాలను గుర్తించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# బీజేపీపై పోరాటం ఆపొద్దు: టీఆర్ఎస్ శ్రేణులకు మంత్రి ఎర్రబెల్లి పిలుపు

వరంగల్, మార్చి 24: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ యాసంగి ధాన్యం మొత్తాన్ని పంజాబ్ తరహాలో కేంద్రమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. [illegible]



# మెడికల్ కళాశాల నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభించండి -జిల్లా కలెక్టర్

భూపాలపల్లి, మార్చి 24:: మెడికల్ కళాశాల నిర్మాణానికి ఏర్పాట్లు ప్రారంభించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. [illegible]



# కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను ఎండగట్టాలి: హరీష్‌రావు

హైదరాబాద్, మార్చి 24: కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను ఎండగట్టాలని మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. [illegible]

# ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు సీఎం కేసీఆర్ కృషి

రంగారెడ్డి, మార్చి 24: [illegible]



# ఢిల్లీలో నిర్వహించిన మూడు రోజుల అంతర్జాతీయ జియోలాజికల్ కాంగ్రెస్ ముగిసింది

న్యూఢిల్లీ, మార్చి 24: మూడు రోజుల అంతర్జాతీయ జియోసైన్సెస్ ఈవెంట్ అయిన 36వ ఇంటర్నేషనల్ జియోలాజికల్ కాంగ్రెస్ ముగిసింది. [illegible]

## నూతన మీ సేవా కేంద్రాలకు దరఖాస్తులు..!!

మెదక్, మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): [illegible]

# పేదరిక నిర్మూల సంస్థలోని సంఘ సభ్యులందరికి స్త్రీనిధి పరపతి సహకారం..!

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్.

మెదక్, మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): పట్టణ పేదరిక నిర్మూల సంస్థలోని సంఘ సభ్యులందరికి స్త్రీనిధి పరపతి సహకారం అందిస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. [illegible]

# ప్రభుత్వ కార్యాలయాల్లో 5డేస్ వర్క్ -శివరాజ్ సర్కార్ నిర్ణయం



మధ్యప్రదేశ్, మార్చి 24: మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఐదు రోజుల పనిదినాలు కొనసాగుతాయి. [illegible]

# యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలి

-తెరాస జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): [illegible]


జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
ప్రపంచ రికార్డుల నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ





తేది: 29-03-2022, మంగళవారం, సాయంత్రం 5:30 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక (శ్రీ త్యాగరాయ గానసభ), చిక్కడపల్లి, హైదరాబాద్.


# జీవన్ లైట్ స్టార్ట్ మెడికల్ ఐసీయూను ప్రారంభించిన గవర్నర్

న్యూఢిల్లీ, మార్చి 24: కరోనా సమయంలో వెంటిలేటర్ కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్. [illegible]

# పొదిలిలో విద్యుదాఘాతం.. ఒకరు మృతి



అమరావతి, మార్చి 24: ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో ఓ ప్రాంతంలో సంభవించిన విద్యుదాఘాతంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. [illegible]

# అలా చేయకుంటే మా తడాఖా ఏంటో చూపిస్తాం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్, మార్చి 24: రాష్ట్ర రైతాంగం పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్ష చూపుతుందని [illegible]

# దివ్యంగులకు హైదరాబాద్ వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

మెదక్, మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, టి.ఎస్.పి.ఎస్.సి. నిర్వహించే గ్రూప్ 1,2,3,4 మరియు టెట్ లేదా ఇతర ఉద్యోగ పోటీ పరీక్షలకు [illegible] www.wdsc.telagana.gov.in లేదా www.tvcc.telangana.gov.in [illegible]

## ఈ నెల 30న జిల్లా పరిషద్ ప్రత్యేక సాధారణ సర్వ సభ్య సమావేశం

మెదక్, మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): జిల్లా పరిషద్ ప్రత్యేక సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 30 న ఉదయం 11 గంటలకు [illegible]

## సింగూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌పై తగిన చర్యలు తీసుకోవాలి

- ఆర్ సి ఓ ని డిమాండ్ చేసిన టీ జీ వి పి కమిటీ నాయకులు.

సంగారెడ్డి మార్చి 24 (నేటి నిజం ప్రతినిధి): [illegible]



# నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




రాజన్న సిరిసిల్ల,మార్చి 24:(నేటినిజం ప్రతినిధి):మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలో గురువారం బోయినపల్లి చెందిన నిరుపేద కుటుంబానికి ఆనంతుల లచ్చయ్య నిరుపేద కుటుంబం, లచ్చయ్యకు ఇద్దరు కూతుళ్లు, భార్య కొద్దిరోజుకుక్రితం అనారోగ్యంతో మృతిచెందగా కూలిపనిచేస్తూ జీవిస్తున్నారు, వుండడానికి ఇళ్ళు కూడా లేని లచ్చయ్య పెద్ద కూతురు రజిత వివాహం ఈ నెల 31 జరగనుంది. చేతిలో చిల్లి గవ్వ లేని లచ్చయ్య,మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను సంప్రదించడంతో రజిత వివాహానికి రూ 10వేల రూపాయలు, క్వింటాలు బియ్యం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవికుమార్, నాగుల చంద్రశేఖర్, తాళ్లపెల్లి ప్రశాంత్, జూలపెల్లి రాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, చల్లా సత్తయ్య, పిల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్రం వెంటనే నియంత్రించాలి

-టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్



రాజన్న సిరిసిల్ల,మార్చి 24::(నేటినిజం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే నియంత్రించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తీగల శేఖర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే కేంద్ర ప్రభుత్వం వంట గ్యాసుపై 50 రూ, పెట్రోలుపై 97 పైసలు,డీజిల్ పై 87 పైసలు పెంచడం సిగ్గుచేటైన విషయం అన్నారు. ఇప్పటికే వంటగ్యాస్ ధర ఆకాశాన్ని అంటి సామాన్య ప్రజలకు అందకుండా ఉందన్నారు. ఇది ప్రజలు మోయలేని భారంగా తయారైనదని వాపోయారు. పెరిగిన ధరలతో ప్రజల నడ్డి విరిగిపోతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. ప్రజలకు భారంగా మారిన ఈ ధరల ను ఎవరు భరించగలరో ప్రధానమంత్రి మోదీ ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. ఇక

నిత్యావసర ధరలు సైతం ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటి పెద ప్రజలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయినదని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి మోదీ త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హితవు పలికారు. ఇప్పటికైనా పెంచిన వంటగ్యాస్, పెట్రోల్,డీజిల్,నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి దయాకర్ రావు,

టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి, వీర్నపల్లి మండల అధ్యక్షుడు పర్మల మల్లేశం, టీఎన్ఎస్ఎఫ్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు శ్యాగా ప్రశాంత్, జెట్టి కొమురయ్య, పిస్క మల్లేశం, పండుగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత కాల పరిమితి కంటే ముందే భారతదేశం 40 వేల కోట్ల డాలర్ల సరుకుల ఎగుమతులను సాధించింది - శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, మార్చి 24:40వేల కోట్ల డాలర్ల ఎగుమతులు సాధించడం దేశంలోని ప్రతి రంగం, ప్రతి వాటాదారుని సమిష్టి కృషి ఫలితమేనని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ గోయల్ ఈరోజు అన్నారు.

భారతదేశం నుంచి సరుకుల ఎగుమతులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో షెడ్యూల్ కంటే 9 రోజులు ముందుగా 400 బిలియన్ డాలర్లను అధిగమించాయి. ఇది 2018-19లో సాధించిన 330 బిలియన్ల డాలర్ల మునుపటి రికార్డు కంటే చాలా ఎక్కువ.

ఈ సందర్భంగా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ క్రింది విధంగా ట్వీట్ చేసారు:

“భారతదేశం 400 బిలియన్ డాలర్ల వస్తువుల ఎగుమతుల ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. మొదటిసారిగా ఈ లక్ష్యాన్ని సాధించింది. ఈ విజయం సాధించినందుకు మన రైతులు, చేనేత కార్మికులు, ఓఓఇలు, తయారీదారులు, ఎగుమతిదారులను నేను అభినందిస్తున్నాను.

ఇది మన ఆత్మనిర్భర్ భారత్ ప్రయాణంలో కీలక మైలురాయి.

ఈ సందర్భంగా ఇవాళ న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

లాభదాయకమైన ఎగుమతి లక్ష్యాన్ని సాధించడం లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, సంపూర్ణ దృఢ సంకల్పం, సామర్థ్యం, ప్రతిభతో భారతదేశం అన్ని అడ్డంకులను అధిగమిస్తుందని శ్రీ గోయల్ అన్నారు.

ఎగుమతిదారులు, రైతులు, చేనేత కార్మికులు, ఓఓఇలు, తయారీదారులు, విదేశాల్లోని భారతీయ మిషన్ ను దృష్టిలో ఉంచుకుని, ఈ విజయం వెనుక నిజమైన హీరోలు ఉన్నారని తాను పేర్కొన్న అందరు భాగస్వాములకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఎగుమతులపై ఎడతెగని విధంగా దృష్టి సారించినందుకు, ముందుండి నడిపించినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎగుమతులలో సముద్ర లంఘనం చేయడానికి, పరిశ్రమలను ప్రేరేపించడానికి ప్రధాని ఇచ్చిన స్పష్టమైన పిలుపు ఇది అని ఆయన అన్నారు.

ఎగుమతి లక్ష్యాన్ని సాధించడం వెనుక రాష్ట్రాల వారీగా, ఉత్పత్తుల వారీగా, ఇఖఅ (ఇంజనీరింగ్, సేకరణ నిర్మాణం) వారీగా, పర్యవేక్షణ, కోర్సు దిద్దుబాటుతో సహా నిర్దిష్ట లక్ష్యాలతో సహా వివరణాత్మక వ్యూహం అమలులో ఉందని మంత్రి చెప్పారు.

ఈ విశేషమైన లక్ష్యాన్ని సాధించడానికి 'మొత్తం ప్రభుత్వ విధానం' 'మొత్తం దేశ విధానం' తదుపరి స్థాయికి చేరిందని శ్రీ గోయల్ చెప్పారు.

లక్ష్యాలను చేరుకోవడం మాత్రమే కాకుండా విశ్వాసాన్ని పెంపొందించడం కొత్త మార్కెట్‌లను అన్వేషించడం ద్వారా సాధించిన విజయమని కూడా ఆయన అన్నారు.

సానుకూల రిపోర్టింగ్ ద్వారా వ్యాపారాలను నిరంతరం ప్రోత్సహించడం, సంపాదకీయాలను ప్రోత్సహించడం, దీనిని జాతీయ మిషన్‌గా మార్చడంలో సహాయపడినందుకు మంత్రి మీడియాను ప్రశంసించారు.

ఎగుమతులకు ఉపాధి కల్పనతో ప్రత్యక్ష సంబంధాన్ని నొక్కిచెప్పిన మంత్రి, మొరాదాబాద్‌కు చెందిన ఇత్తడి వ్యాపారి, వారణాసికి చెందిన రైతుల ఉత్పత్తులు, ప్రపంచ మార్కెట్‌లో ప్రశంసలు అందుకోవడం ఉపాధి విజయానికి నిదర్శనమని అన్నారు. ఎగుమతుల ద్వారా దేశీయుల శ్రేయస్సు పెరుగుతుంది. వరుస కోవిడ్-19 తరంగాల వల్ల సవాళ్లు ఎదురైనా ఏడాది పొడవునా వేగాన్ని కొనసాగించేందుకు భారతీయ ఎగుమతిదారులను మంత్రి అభినందించారు.

ఈ ఘనత నిజంగా సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చిందని, ఇది దేశానికి నమ్మకమైన భవిష్యత్తు అనే సందేశాన్ని పంపిందని మంత్రి అన్నారు. నాణ్యత విశ్వసనీయతల కొత్త గుర్తింపుతో భారతదేశం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

కోవిడ్-19 మహమ్మారి ద్వారా ప్రభావితమైన ఆర్థిక కార్యకలాపాలను ఉత్ప్రేరక పరచడంలో ఎగుమతుల కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని, గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ మోదీ వారి ప్రసంగం ఎగుమతి సంఘం, రాయబారులతో పరస్పర చర్చల సందర్భంగా వాణిజ్య మిషన్లు, లైన్ మినిస్ట్రీలు/ విభాగాలు, రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాలు, ఇఖఅలు, కమోడిటీ బోర్డ్ లు/ అథారిటీలు, పరిశ్రమ/వర్తక సంఘాలు మొదలైనవి 6 ఆగస్టు 2021న “స్థానికంగా ప్రపంచవ్యాప్తం - మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్” అనే అంశంపై అందించిన స్ఫూర్తిని వాణిజ్య శాఖ ప్రారంభించింది.

గౌరవనీయులైన ప్రధాన మంత్రి 2021-22 నాటికి దేశం సాధించడానికి 400 బిలియన్ అమెరికన్ డాలర్ల సరుకుల ఎగుమతుల ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. ఎగుమతి చేసేందుకు కొత్త ఉత్పత్తుల కోసం శోధించాలని, కొత్త గమ్యస్థానాల కోసం వెతకాలని, ఇప్పటికే ఉన్న ఉత్పత్తి మార్కెట్లలో లోతుగా చొచ్చుకుపోయేలా చూడాలని ఎగుమతి చేసే వర్గాలకు ఆయన ఉద్బోధించారు.

ఆ విధంగా, గౌరవనీయులైన ఖఅ నిర్దేశించిన లక్ష్యం విధానాన్ని సాధించేందుకు, వాణిజ్య శాఖ 400 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని, ప్రాంతాలు, దేశాలు అలాగే ఉత్పత్తి/వస్తు సమూహాల వరంగా విభజించింది. లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వం ఒక వివరణాత్మక వ్యూహాన్ని విస్తృతమైన పర్యవేక్షణ వ్యవస్థ ను సిద్ధం చేసింది.

లక్ష్యాలు, దేశం/ప్రాంతం/మిషన్/ ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్‌ల ద్వారా గట్టి పర్యవేక్షణను ప్రారంభించాయి. వాణిజ్య శాఖ లోని వస్తు విభాగాలు తమ పరిధిలోని సంబంధిత ఇఖఅలతో రెగ్యులర్ సమీక్ష సమావేశాలను నిర్వహించాయి.

ఈ విధంగా, కోవిడ్ వరుస తరంగాల కారణంగా ఎదురవుతున్న సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ వాణిజ్య వాణిజ్య పనితీరు ఆకట్టుకునే వృద్ధిని కనబరిచింది ఎగుమతుల్లో వరుసగా పదకొండు నెలల పాటు 30 బిలియన్ల డాలర్ల కంటే ఎక్కువగా ఉన్నాయి (మార్చి చివరిలో వరుసగా పన్నెండు నెలలు ఉండవచ్చు) ముఖ్యంగా 2021ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు 39.3 బిలియన్ డాలర్లు గా అత్యధిక నెలవారీ సరుకుల ఎగుమతులను నమోదు చేసింది.

ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 50% పెరిగాయి. అధిక ఇంజనీరింగ్ ఎగుమతులు, దుస్తులు, వస్త్ర ఎగుమతులు మొదలైనవి భారతదేశం ప్రాథమిక వస్తువుల ప్రధాన ఎగుమతిదారు అనే అపోహ క్రమంగా మారుతున్నట్లు సూచిస్తున్నాయి. మనం ఇప్పుడు మరింత ఎక్కువ విలువ జోడించిన అధిక ముగింపు ఎగుమతులను ఎగుమతి చేస్తున్న, మన సాంకేతికత ఆధారిత పరిశ్రమల ద్వారా ఈ ప్రయత్నం కొనసాగాలి. కాటన్ నూలు/బట్టలు/ మేడ్-అప్‌లు, చేనేత ఉత్పత్తులు మొదలైన వాటి ఎగుమతి, రత్నాలు, ఆభరణాలు, ఇతర తృణధాన్యాలు మానవ నిర్మిత నూలు/దుస్తులు మొదలైనవి 50%-60% మధ్య వృద్ధి రేటు నమోదు చేశాయి.

వ్యవసాయ రంగం చెప్పుకోదగ్గ పురోగతిని సాధించింది, ముఖ్యంగా మహమ్మారి సమయంలో, భారతదేశం ఆహారం / అవసరమైన వ్యవసాయ ఉత్పత్తుల ప్రధాన ప్రపంచ సరఫరాదారుగా అభివృద్ధి చెందుతోంది. వ్యవసాయ ఎగుమతులు, బియ్యం (బాస్మతి బాస్మతియేతర రెండూ), సముద్ర ఉత్పత్తులు, గోధుమలు, సుగంధ ద్రవ్యాలు పంచదార వంటి వస్తువుల ద్వారా 2021-22లో అత్యధిక వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిగా నమోదైంది.

21 మార్చి 2022 వరకు, ఆస్ట్రేలియా, తైవాన్, కొరియా రిపబ్లిక్, బంగ్లాదేశ్ రాజ్యం, పోలాండ్, బ్రెజిల్, ఇండోనేషియా, బెల్జియం, సౌదీ అరబ్, టర్కీ, ఇటలీ, జపాన్, కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్, నైజీరియా, ఈజిప్ట్ మెక్సికో ప్రధాన దేశాలకు ఎగుమతి లక్ష్యం కంటే ఎక్కువ సాధించాయి. థాయిలాండ్, ఇజ్రాయెల్, నేపాల్, వియత్నాం, చైనా, ఫ్రాన్స్ శ్రీలంక మొత్తం ఎగుమతి లక్ష్యంలో 90% నుంచి 100% మధ్య సాధించాయి.

21 మార్చి 2022 వరకు, సేంద్రీయ, అకర్బన రసాయనాలు, ఇతర తృణధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు, పత్తి నూలు/బట్టలు/ మేడప్‌లు, చేనేత ఉత్పత్తులు మొదలైనవి, మైకా, బొగ్గు- ఇతర ఖనిజాలు, ప్రక్రియలతో సహ ఖనిజాలు, ఇంజనీరింగ్ వస్తువులు ప్లాస్టిక్ ప్రధాన వస్తువులు ఎగుమతి లక్ష్యం కంటే ఎక్కువ సాధించాయి.

ప్రధాన వస్తువులు బియ్యం, సముద్ర ఉత్పత్తులు, జనపనార. ఫ్లోర్ కవరింగ్, కార్పెట్, తృణధాన్యాల సన్నాహాలు ఇతర ప్రాసెస్ చేయబడిన వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాఫీ, రత్నాలు, ఆభరణాలు, హస్తకళలు మినహా మొత్తం ఎగుమతి లక్ష్యంలో 90% నుంచి 100% వరకు సాధించిన చేతి వృత్తుల విభాగాలు ఉన్నాయి.

మా పరిశ్రమకు ఎగుమతిదారులకు వారి ఎగుమతి పనితీరును మెరుగుపరచడానికి అనుకూలమైన వాతావరణం మౌలిక సదుపాయాలను అందించడానికి ప్రభుత్వం 24 గంటలూ పని చేస్తోంది. వారి ప్రయోజనాల కోసం లక్ష్యానికి అనుగుణంగా విధానాలు పథకాలు ప్రవేశపెట్టారు.

మహమ్మారి మధ్య కూడా ఖీనీఊఇఖ ఖీూఊఉఃఅ నుంచి (ఖీనీఊఇఖ అనేది భారతదేశం నుండి ప్రస్తుత సరుకుల ఎగుమతి పథకం (ఓఇమో) మరియు రాష్ట్ర మరియు కేంద్ర పన్నులు మరియు లెవీల తగ్గింపు (ఖీనీఊఅ) కలయిక) సజావుగా విడుదల కావడం చర్చనీయాంశంగా నడవాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. వడ్డీ సమానీకరణ పథకం ఎగుమతిదారులకు విస్తరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో ఓఓఇ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.

గ్లోబల్ వాల్యూ చెయిన్స్ లో సమగ్రతను మరింతగా పెంచడం కోసం దేశీయ సామర్థ్యాల పెంపుదల కోసం భారతదేశపు పోటీతత్వ ప్రయోజనాలను గుర్తించడానికి, పరిశ్రమతో సన్నిహిత భాగస్వామ్యంతో పని చేయడం ద్వారా కఠినమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందువల్ల మన సామర్థ్యాలను బలోపేతం చేయడానికి కృషి చేద్దాము. మేక్ ఇన్ ఇండియా తరహాలో ప్రపంచానికి సృష్టిద్దాము.

ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 13 కీలకమైన తయారీ రంగాలకు ఖఐ పథకాలు ప్రకటించారు.

జిల్లాల ఎగుమతుల హబ్ (ఆఇఊ) ప్రయత్నంగా జిల్లాల్లో ఊహించిన విధానంలో విధాన మార్పు స్థానిక ఉత్పత్తిని పెంపొందించడానికి స్థానిక ఉత్పత్తులు/ సేవల ఎగుమతి వృద్ధిని పెంచడంలో జిల్లాలను క్రియాశీల వాటాదారులుగా మార్చడానికి సాధ్యం అయ్యింది. తగిన నిధులు, బీమా, క్రెడిట్ కేటాయింపులు మొదలైన వాటిని అందించడం ద్వారా ఎగుమతిని ప్రోత్సహించే మౌలిక సదుపాయాలను నిర్మించడానికి అందించడానికి స్థిరమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# రానున్న పోటీల్లో పాల్గొనేందుకు భారత స్విమ్మర్లకు ఆర్థిక సహాయం మంజూరు చేసిన కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మార్చి 24:కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్ (టాప్స్ ) మరియు శిక్షణ మరియు పోటీ వార్షిక క్యాలెండర్ (ఏసీటీసీ ) పథకం కింద ఈ సంవత్సరం జరగనున్న వివిధ పోటీలలో పాల్గొనడానికి భారతీయ స్విమ్మర్‌లకు ఆర్థిక సహాయం ఆమోదించబడింది. మిషన్ ఒలింపిక్ సెల్ (ఎమ్ ఓ సి ) ఆమోదం పొందిన తర్వాత సాజన్ ప్రకాష్, శ్రీహరి నటరాజ్, మాన పటేల్ మరియు కెనిషా గుప్తా లకు ఆర్థిక సహకారం అందించాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. సజన్ మరియు శ్రీహరి ప్రస్తుతం టాప్స్ కోర్ గ్రూప్, మాన మరియు కెనిషా టాప్స్ డెవలప్‌మెంట్ గ్రూప్ లో ఉన్నారు.

టోక్యో ఒలింపిక్స్‌లో పోటీపడిన సజన్ కు శిక్షణ ఖర్చుతో పాటు పలు పోటీలు మరియు శిక్షణా శిబిరాల్లో పాల్గొనేందుకు 15.1 లక్షల రూపాయలు (పూల్ ఫీజులు మరియు విమాన ఛార్జీలు మినహాయించి) అందించాలని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

మేలో మొనాకో, బార్సిలోనా మరియు కానెట్‌లలో జరిగే మూడు మేర్ నోస్ట్రమ్ ఈవెంట్‌లలో సజన్ పాల్గొంటారు. దీనికి ముందు ఏప్రిల్ మధ్యలో డెన్మార్క్‌లోని డానిష్ ఓపెన్‌లో సజన్ పోటీపడతాడు. జూన్ మరియు జూలై మధ్య స్పెయిన్‌లోని సియెర్రా నెవాడా శిక్షణా కేంద్రంలో హై-ఆల్టిట్యూడ్ శిక్షణా శిబిరంలో సాజన్ పాల్గొంటాడు.

“మేము రెండు ప్రధాన పోటీలపై దృష్టి సారించి పని చేస్తున్నాము. కామన్వెల్త్ గేమ్స్ మరియు ఆసియా క్రీడలకు మేము ఏప్రిల్, మే మరియు జూన్‌లలో కొన్ని క్వాలిఫైయింగ్ పోటీలలో పాల్గొవలసి ఉంటుంది. ఈ సన్నాహక పోటీల ద్వారా మా సామర్థ్యం తెలుస్తుంది. దీని ద్వారా అసలైన పోటీకి సిద్ధం అయ్యేందుకు మాకు అవకాశం కలుగుతుంది ” అని ప్రస్తుతం దుబాయ్ లో శిక్షణ పొందుతున్న సాజన్ తన శిక్షణ కేంద్రం నుంచి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కు చెప్పారు.

దేశీయ శిక్షణ మరియు వివిధ పోటీలలో పాల్గొనేందుకు అయ్యే ఖర్చుల నిమిత్తం 22.02 లక్షల రూపాయల సహాయాన్ని టోక్యో 2020లో పోటీ పడిన శ్రీహరి నటరాజ్ కు అందించాలని క్రీడా మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. దీనిలో అతని వ్యక్తిగత కోచ్ మరియు ఫిజియోథెరపిస్ట్ ఖర్చులు కూడా ఉంటాయి.

శ్రీహరి మార్చి 31న ప్రారంభమయ్యే ఫ్రెంచ్ ఓపెన్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో మరియు మే 18 నుంచి 23 వరకు జరగనున్న మేర్ నోస్ట్రమ్‌లో పాల్గొంటాడు.

ఫ్రెంచ్ ఓపెన్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు టోక్యో ఒలింపిక్స్ లో పాల్గొన్న మానా పటేల్ మరియు యువ ఆటగాడు కెనిషా గుప్తా ఒక్కొక్కరికి 3.89 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డాయి, జూన్‌లో బుడాపెస్ట్‌లో జరిగే స్విమ్మింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లకు అర్హత ఈవెంట్‌గా ఫ్రెంచ్ ఓపెన్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ ఉంటుంది.

కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం పై స్పందించిన సాజన్ “ఇది క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి అందిన పెద్ద సహకారం. ప్రభుత్వ సహకారంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునేందుకు మాకు అవకాశం కలుగుతుంది. మాన, శ్రీహరి, కెనీషా మరియు ఇతరులు తమ రంగాల్లో నిలకడగా రాణిస్తున్నారు. మరిన్ని విజయాలను సాధించేందుకు మేము ఆశతో ఎదురు చూస్తున్నాము” అని అన్నారు.

# సన్న,చిన్న కారు రైతుల ఆర్థిక అభివృద్ధికి చెందాలంటే సహకార సంఘాలే తోడ్పాటు..






-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల,మార్చి 24::(నేటినిజం ప్రతినిధి):సన్న చిన్న కారు రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలంటే సహకార సంఘాలు తప్ప వేరే ప్రత్యామ్నాయవే లేదని శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. గురువారం వేములవాడ సహకార సంఘం జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడౌన్ ప్రారంభోత్సవంతో పాటు 1 కోటి 50 లక్షల రుణాల చెక్కులను రైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ సహకార సంఘం ఉద్యమం ప్రపంచంలోనే భారత దేశంలో గొప్పగా 100 సంవత్సరాల క్రితమే ప్రారంభమైందన్నారు. సహకార సంఘాలు ఏర్పడడానికి మూలం సన్నకారు, చిన్న కారు రైతులేనని, సన్నకారు, చిన్నకారు రైతులను కాపాడి వారి ఆదాయాన్ని పెంచడానికి సహకార సంఘాల వచ్చాయన్నారు. సహకార సంఘాల ద్వారానే రైతులు ఆర్థికాభివృద్ధి పెరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 50 శాతం అమ్మకాలు సహకార సంఘాల ద్వారానేవ జరుగుతున్నాయన్నారు. రైతుల వ్యవసాయాన్ని వారి కుటుంబాలను కాపాడాలంటే మాత్రం ప్రైవేటీకరణ అనేది పనికిరాదన్నారు. సన్న చిన్నకారు రైతులను కాపాడాలంటే ప్రభుత్వం సహకరించాల్సిందేనన్నారు సహకార సంఘాలు రైతులకు రుణాలు ఇవ్వడం, ఎరువులు ఇవ్వడం, రుణాలు వసూలు చేయడం, సహకార సంఘం నడపడం ఎక్కడైనా ఇదే జరుగుతుందన్నారు. 1996లో కరీంనగర్ దగ్గర పోరండ్ల అనే గ్రామంలో రైతులు అందరూ కలిసి సహకార సంఘం ద్వారా అప్పుడే వారు రైస్మిల్ ఏర్పాటు చేసుకుని, వడ్లు అమ్మడం కాకుండా బియ్యం అమ్మడం ప్రారంభించారు. తద్వారా వారి ఆర్థిక వ్యవస్థ మారిపోయిందని, మార్కెట్ వ్యవస్థ మారిపోతోందన్నారు. మార్కెట్ ను రైతులు ఎదుర్కోవాలంటే సహకార సంఘాల తోనే సాధ్యమన్నారు. అయితే వ్యవసాయంలో మార్పు రావాలంటే రైతు యొక్క పాత్ర వ్యవసాయం చేసి వడ్లు అమ్మడంతోనే ముగిసి పోకూడదని, పంటను పండించిన అనంతరం వాటిని ప్రాసెసింగ్ చేసి తర్వాత మార్కెటింగ్ చేసి వినియోగదారుడికి చేరే వరకు ఉన్నప్పుడే సన్న చిన్నకారు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టలను ఇప్పటికైతే వెనక్కి తీసుకుంది కానీ ఆ చట్టాల వల్ల రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గడ్డం హనుమాండ్లు, మాజీ మార్కెట్ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్యాక్స్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ 3వ దశ 'పరివర్తన్-ప్రిజన్ టు ప్రైడ్' రాజమండ్రి సెంట్రల్ జైలులో ప్రారంభం




హైదరాబాద్, మార్చి 24: ఇండియన్ ఆయిల్ తన 'పరివర్తన్ - ప్రిజన్ టు ప్రైడ్' కార్యక్రమాన్ని 8 రాష్ట్రాలు, 4 యుటిలలోని 15 జైళ్లలో ఎంపిక చేసిన క్రీడలలో ఖైదీలకు శిక్షణనిచ్చింది. మూడవ దశను ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య ప్రారంభించారు. ఈ జైళ్లలో ఏకకాలంలో కోచింగ్ క్యాంపులు ప్రారంభమయ్యాయి. రాజమండ్రి సెంట్రల్ జైలులో డా. ఐ శ్రీనివాస రావు, ఇండియన్ ఆయిల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్టేట్ హెడ్ మిస్టర్ ఆర్ఎస్ఎస్ రావు సమక్షంలో పరివర్తన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా చెస్ కోచింగ్‌ను ఆంధ్ర ప్రదేశ్ ప్రిజన్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. శ్రీనివాసరావు ప్రారంభించారు. మూడవ దశ ప్రారంభంతో, మొత్తం జైళ్ల సంఖ్య 37కి పెరిగింది. ఈ కార్యక్రమంలో 550 మంది ఖైదీలకు శిక్షణ ఇవ్వాలని ఇండియన్ ఆయిల్ లక్ష్యంగా పెట్టుకుంది. కోచింగ్ సహాయంతో పాటు, ఇండియన్ ఆయిల్ కిట్‌లు మరియు పరికరాలను కూడా అందించింది. ఖైదీలు జైలు శిక్షతో ముడిపడి ఉన్న కళంకాన్ని అధిగమించడానికి విడుదలైన తర్వాత సమాజంలో సాఫీగా పునరేకీకరణకు వారిని సిద్ధం చేయడంలో సహాయపడటానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఈ సందర్భంగా శ్రీ వైద్య మాట్లాడుతూ, “పరివర్తన్‌లోని మొదటి రెండు దశలు జైలు ఖైదీల జీవితాలను మార్చడం మరియు సమాజంతో వారి ఏకీకరణను సులభతరం చేయడం ద్వారా ఇప్పటికే ఒక అద్భుతమైన సామాజిక ఉద్యమానికి నాంది పలికాము అని అన్నారు. ఇండియన్ ఆయిల్ ఇటువంటి ప్రత్యేక చొరవను ముందుకు తీసుకువెళ్లిన మొదటి కార్పొరేట్, ఖైదీలకు వారి క్రీడా ఆసక్తులను పెంపొందించడంలో సహాయం చేయడానికి ఇండియన్ ఆయిల్ క్రీడాకారులు బాహ్య కోచ్‌లతో ఎలా జతకట్టారనేందుకు నేను చాలా గర్వపడుతున్నాను. రాబోయే రోజుల్లో మరింత మంది ఖైదీలను పరివర్తన్‌లోకి తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నామని అని అన్నారు. ఈ క్రీడా ప్రయత్నం సంస్కరించబడిన పౌరుల జీవితాలను మార్పు తెస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని పేర్కొన్నారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగాలి..

-నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న రెడ్డి డిమాండ్

-గ్యాస్.. పెట్రోల్ ధరల పెంపుపై నగర కాంగ్రెస్..మహిళా కాంగ్రెస్ వినూత్న నిరసన..




కరీంనగర్ , మార్చి 24: (నేటినిజం ప్రతినిధి): కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తోందని, పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం పెరిగిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నగర కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు రిక్షా నడుపుతూ..మహిళా నాయకురాళ్లు కట్టెల మోపుతో, ఖాళీ సిలిండర్లతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతం పెంచేసి సగటు జీవి బ్రతకడం కష్టతరం చేసిందని మండిపడ్డారు.

అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయని పత్రికల్లో, మీడియా లో చూస్తున్నాము, రష్యా నుండి తక్కువ ధరకు లక్షల బ్యారెళ్ల ఆయిల్ కొనుగోలు చేస్తే, తక్కువ ధరలకు ఇవ్వాల్సిందిపోయి, అధిక ధరలకు పెట్రోల్, డీజిల్ ను ఎందుకు విక్రయిస్తున్నారో దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2004 నుండి 2014 వరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ. 369 ఉన్న గ్యాస్ ధర ఇపుడు పెంచిన 50 రూపాయలతో వేయి రూపాయల పై చిలుకు దాటిందని ఇది బిజెపి ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ కొనుక్కోని వంట చేసుకుని పరిస్థితులు లేవని దుయ్యబట్టారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాలు పెట్రోల్ మరియు డీజిల్ ధరల్లో రాష్ట్ర పన్నులు 2 రూపాయల నుండి 8 వరకు తగ్గిస్తే, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మాత్రం పన్ను మినహాయింపు ఇవ్వకుండా పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతొందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఆభారం రవాణ చేసే నిత్యవాసర సరకుల ధరలపై పడి సామాన్యుడి జీవనం, ఆర్థిక బారం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికయినా బీజేపీ,టీఆర్ఎస్ ప్రభుత్వాలు పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని లేని పక్షములో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.. సమద్ నవాబ్, యండి తాజ్, పులి ఆంజనేయులు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, లింగంపెల్లి బాబు, మామిడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం విలస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, నిహాల్, యనమల మంజుల, ఖమరుద్దీన్, ఏఖ్రా, దన్న సింగ్, దీకొండ శేఖర్, రోళ్ల సతీష్, జీడి రమేష్, అజ్మత్, జీలకర్ర రమేష్, ముక్క భాస్కర్, శబనా మహమ్మద్, నదీమ్, శహింషా, చాంద్, రామిడి తిరుపతి, ఎం.రాంరెడ్డి, సాయికిరణ్, సర్వర్ ఖాన్, ఆమెర్, భారతమ్మ, పద్మ, కవిత, సునీత, రాధ, జ్యోతి, పుష్పాలత, సుజాత కవిత తదితరులు పాల్గొన్నారు.

సుగుణ సాహితి సమితి సిద్దిపేట
సుగుణ సాహితి సమితి
ఉగాది బాలల కథల పోటీ - 2022 ఫలితాలు
బాలలలో సాహిత్యాభిరుచిని పెంపొందించడానికి, వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి సిద్దిపేట జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులకు కథల పోటీ నిర్వహించాలనే మా ప్రయత్నానికి మంచి స్పందన లభించింది. ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు. న్యాయనిర్ణేతగా వ్యవహరించిన బాల సాహితీవేత్త, ప్రముఖ కథా రచయిత్రి పురిమళ్ల సునంద గారికి ప్రత్యేక ధన్యవాదములు.
బహుమతి పొందిన కథల వివరాలు
ప్రథమ బహుమతి (1500/- నగదు):
ఇవ్వడం నేర్చుకోవాలి : ఇన్నారం వైష్ణవి (జి.ప.ఉ.పా. ఇందిరానగర్, సిద్దిపేట)
ద్వితీయ బహుమతి (1000/- నగదు):
సాధన : గంగాపురం తేజశ్రీ (మాస్టర్ మైండ్స్ స్కూల్, సిద్దిపేట)
తృతీయ బహుమతి (500/- నగదు):
కూతురు : సారుగు శ్రీజ (జి.ప.ఉ.పా. జక్కాపూర్)
ముగ్గురు మిత్రులు : ఒగ్గు సునీత (జి.ప.ఉ.పా. లక్ష్మీదేవిపల్లి)
ప్రోత్సాహక బహుమతులు (300/- నగదు):
ఐ.ఐ.టి. : బి. అభిరామ్ (జి.ప.ఉ.పా. ఇందిరానగర్, సిద్దిపేట)
డిప్ప ఒదిలిన తాబేలు : ఇ. హర్షిక (జి.ప.ఉ.పా. గుర్రాలగొంది)
పచ్చని పల్లె : సిహెచ్. వర్ష (జి.ప.ఉ.పా. లక్ష్మీదేవిపల్లి)
రైతు కన్నీరు : టి. చైత్ర (జి.ప.ఉ.పా. గుర్రాలగొంది)
మార్పు : యస్.కె. ఆసియా (జి.ప.ఉ.పా. ముభారస్‌పూర్)
గోవిందుని తెలివి : ఇ. గణేశ్ (జి.ప.ఉ.పా. ఇందిరానగర్, సిద్దిపేట)
అసలు విజయం : యం. వరుణ్‌తేజ్ (మెరీడియన్ హైస్కూల్, సిద్దిపేట)
తెలివైన మంత్రి : టి. భువనేష్ (జి.ప.ఉ.పా. జక్కాపూర్)
అవ్వను చేరదీసిన మురళి : కె. శృతి (జి.ప.ఉ.పా. గుర్రాలగొంది)
రంగు రంగుల కుండలు : జె. శ్రావ్య (జి.ప.ఉ.పా. గుర్రాలగొంది)
బహుమతి ప్రదాత : శ్రీ ఆచార్య మర్పడగ చెన్నకృష్ణారెడ్డి గారు
ఉస్మానియా విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు
అధ్యక్షులు: మొసర్ల మాధవరెడ్డి, సుగుణ సాహితి సమితి, సిద్దిపేట.
కన్వీనర్: బైతి దుర్గయ్య, సుగుణ సాహితి సమితి, సిద్దిపేట. 9959007914

నెచ్చెలి అంతర్జాల వనితా మాస పత్రిక
అర్చన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ &
శ్రీ శారదా సత్యనారాయణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్
సంయుక్త ఆధ్వర్యంలో
కథల పోటీ - 2022
ఆఖరు తేదీ : మే 10, 2022
ఇతివృత్తం: యువతులు - సమస్యలు
1st Prize రెండు మొదటి బహుమతి కథలు ఒక్కొక్కటికి రూ॥ 2,500/-
2nd Prize రెండు ద్వితీయ బహుమతి కథలు ఒక్కొక్కటికి రూ॥1,500/-
3rd Prize రెండు తృతీయ బహుమతి కథలు ఒక్కొక్కటికి రూ॥1,000/-
సాధారణ ప్రచురణకు 20కథలు స్వీకరించబడతాయి. ఎంపికచేసిన కథలు “నెచ్చెలి”లో నెలనెలా ప్రచురించబడతాయి.
నిబంధనలు:
* ఇతివృత్తం : యువతులు - సమస్యలు
* కథతోబాటు ఎక్కడా ప్రచురణ కాలేదనీ, పరిశీలనకు పంపలేదని హామీ పత్రం జతచేయాలి. హామీ పత్రం లేని కథలు స్వీకరించబడవు.
* కథలు వర్డ్ ఫైల్‌లో పది పేజీలకు మించకుండా, తప్పనిసరిగా యూనికోడ్‌లో ఉండాలి. పీడీఎఫ్ కూడా జతచేయాలి.
* ఒక్కొక్కరూ ఒక్క కథ మాత్రమే పంపాలి.
* గడువు తేదీ తర్వాత అందిన కథలు పరిశీలింపబడవు.
* బహుమతుల విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు.
* పోటీ ఫలితాలు “నెచ్చెలి” 3వ జన్మదిన సంచికలో జూలై 10న వెలువడతాయి.
నిర్వాహకులు
డా॥ కె. గీత, సంస్థాపక సంపాదకులు, నెచ్చెలి అంతర్జాల వనితా మాస పత్రిక
కోసూరి ఉమాభారతి, డైరెక్టర్, అర్చన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ & శ్రీ శారదా సత్యనారాయణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్
ఈ-మెయిల్ మీద “అర్చన అకాడమీ & నెచ్చెలి కథల పోటీ - 2022కి” అని వ్రాసి
క్రింది రెండు మెయిల్స్‌కు పంపాలి.
editor@neccheli.com
rachanalu2022@gmail.com

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com